నిర్మాణాత్మక మూల్యాంకనం - 2 - 2023 - 24
ప్రథమ భాష - తెలుగు

20

తరగతి : 6] (గరిష్ఠమార్కులు : 20) [సమయం : 45 ని॥

విద్యార్థి పేరు : .... క్రమ సంఖ్య : ....

I. అవగాహన - ప్రతిస్పందన : (4 మార్కులు)

అ) ఈ క్రింది పద్యమునకు భావం సొంత మాటలలో రాయండి. 1 x 4 = 4

1. దొరలు దోచలేరు, దొంగ లెత్తుక పోరు
భ్రాతృజనము వచ్చి పంచుకోరు
విశ్వవర్ధనంబు విద్యాధనంబురా
లలిత సుగుణజాల తెలుగుబాల !

II. వ్యక్తీకరణ - సృజనాత్మకత : (12 మార్కులు)

ఆ) క్రింది ప్రశ్నలకు నాలుగు లేదా ఐదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. 3 x 4 = 12

2. ఆపద కలిగినపుడు మనం ఎలా ఆలోచించాలి ?
3. "కోపం గాని, ఆవేశం గాని మంచివి కావు" ఎందుకో వివరించండి.

ఇ) క్రింది వానిలో ఒక ప్రశ్నకు ఎనిమిది నుండి పది వాక్యాలలో సమాధానం రాయండి.

4. ఆంగ్లేయుల పాలనను భారతీయులు వద్దనటానికి గల కారణాలను గేయం ఆధారంగా వివరించండి.

(లేదా)

ఎలుక - పిల్లి మాటలను సంభాషణ రూపంలో రాయండి.

III. భాషాంశాలు : (4 మార్కులు) 4 x 1 = 4

5. ఈ క్రింది వాక్యంలో గీతగీసిన పదానికి అర్థాన్ని గుర్తించండి.
పోలీసులు దొంగల కోసం <u>అన్వేషిస్తున్నారు.</u> [ ]
A) వెతుకుతున్నారు B) కనుగొనడం
C) గుర్తించడం D) జాగ్రత్త పడటం

6. ఈ క్రింద ఇచ్చిన వాక్యంలో గీతగీసిన పదానికి సమాసం పేరును గుర్తించండి
మా ఊరిలో జరిగిన జాతరకు <u>బంధుమిత్రులు</u> అందరూ వచ్చారు [ ]
A) ద్విగుసమాసం B) షష్ఠీతత్పురుష సమాసం
C) ద్వంద్వ సమాసం D) బహువ్రీహి సమాసం

7. ఈ క్రింద ఇచ్చిన వాక్యానికి సరియైన సమాధానం గుర్తించండి.
సరళములుగా పిలవబడేవి [ ]
A) ఘ, ఝ, ఢ, ధ, భ B) గ, జ, డ, ద, బ
C) క, చ, ట, త, ప D) ఖ, ఛ, ఠ, థ, ఫ

8. ఈ క్రింద ఇచ్చిన వాక్యంలో గీతగీసిన పదానికి వ్యతిరేకపదంను గుర్తించండి
ఈ ప్రపంచమంతా <u>మంచి</u>వాళ్ళతో నిండియున్నది [ ]
A) కుటిలం B) విషం C) చెడు D) గొప్ప